## అధికారులు నిబద్ధతతో పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కులకచర్ల, జూన్ 21 : ప్రజాపాలనలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కులకచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సత్యహరిశ్చంద్ర అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని, దీనికిగాను గ్రామాల్లో అధికారులు వారిని ఎంపిక చేసి వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాందాస్‌నాయక్, వైస్ ఎంపీపీ రాజశేఖర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, ఎంపీడీవో రామకృష్ణనాయక్, తహసీల్దార్ మురళీధర్, చౌడాపూర్ తహసీల్దార్ ప్రభులు, ఏవో వీరస్వామి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ఎల్వోసీ అందజేత



బషీరాబాద్, జూన్ 21 : అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ దవఖానలో చికిత్స పొందుతున్న మండలంలోని కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన ఈడ్గి రాములుగౌడ్ కుటుంబ సభ్యుల వినతి మేరకు సీఎం సహాయనిధి నుంచి రూ. 2లక్షల 50వేల ఎల్ఓసీ మంజూరు చేయించి శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అందజేశారు. ఇదిలావుండగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జూనియర్ కాలేజిలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఇతర సిబ్బంది నియమకం చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యే బుయ్యని శుక్రవారం ఉన్నత విద్యా మండలి ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే నియామక ప్రక్రియ ఉత్తర్వులు జారీ చేస్తామని, విద్యార్థుల అడ్మిషన్స్ ప్రారంభిస్తామని వివరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసినట్లు తెలిపారు.

### ఆర్టీసీ బస్సు పునఃప్రారంభం



మర్పల్లి, జూన్ 21: మండలంలోని పంచలింగాల్ గ్రామంలో హైదరాబాద్– 2 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును శుక్రవారం నాయకులు పూజలు చేసి ప్రారంభించారు.. గతంలో పంచలింగాల్‌కు బస్సు సర్వీసు ఉండేదని, ప్రయాణికులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పీకర్ ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. శుక్రవారం నుంచి పంచలింగాల్ గ్రామానికి బస్సు సర్వీసును కొనసాగిస్తున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ ప్రవీణ్‌రెడ్డి, జిల్లా నాయకుడు రాములు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఫసీయుద్దీన్, మాజీ సర్పంచులు సురేశ్ కుమార్, ధరమ్ సింగ్, సురేశ్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ చంద్రశేఖర్, గ్రామ అధ్యక్షుడు అంజనేయులు గౌడ్, రాచన్న, గడ్డం నర్సింహులు తదితరులు పాల్గొన్నారు..

### హెచ్ఎంను బదిలీ చేయాలని ఫిర్యాదు



డీఈవో రేణుకాదేవికి ఫిర్యాదు చేస్తున్న మల్కాపూర్ గ్రామస్తులు

తాండూరు రూరల్, జూన్ 21: తాండూరు మండలం, మల్కాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న వైద్యనాథ్‌ను బదిలీ చేయాలంటూ మల్కాపూర్ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ మాజీద్, మాజీ విద్యాకమిటీ చైర్మన్లు శుక్రవారం డీఈవో రేణుకాదేవికి లిఖిత పూర్వకంగా శుక్రవారం ఫిర్యాదు చేశారు. పాఠశాల నిర్వహణలో అశ్రద్ధ వహించడంతోపాటు పాఠశాలకు మంజురైన నిధులను సరైన విధానంలో వ్యయం చేయడంలేదని ఆరోపించారు. గతంలో ఇన్‌ఛార్జి హెచ్ఎంగా ఆరేండ్ల పాటు విధులు నిర్వహించారని, అప్పట్లోనే ఈ పాఠశాల నుంచి బదిలీ చేయించుకోవాలని గ్రామస్తులు సూచించారని తెలిపారు. ప్రస్తుతం జీహెచ్ఎంగా పదోన్నతి పొంది, ఇదే పాఠశాలలో పోస్టింగ్ తీసుకోవడం పట్ల తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని డీఈవో రేణుకాదేవి, ఎంఈవో వెంకటయ్యగౌడ్‌కు లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు.

### ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు..



కులకచర్ల, జూన్ 21: మండల పరిధిలోని కామునిపల్లి గ్రామంలో ఎల్లమ్మతల్లి బోనాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామం నుంచి మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోతురాజు విన్యాసాలు చేసుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.



బొంరాస్‌పేట: ఉన్నత పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



పెద్దేముల్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో..

# మానసిక ప్రశాంతతకు దివ్య ఔషధం యోగా

వికారాబాద్,జూన్ 21: వికా రాబాద్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్లో తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మంజులతోపాటు పలువురు నాయకులు, ఉద్యోగులు, విద్యార్థినులు యోగా చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, లెఫ్టినెంట్ సి. శ్రీనివాసులు, ఏమ్. బస్వరాజ్, హరీష్ చందర్, యోగా టీచర్ నారాయణ, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వికా రాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో యోగా దినోత్సవాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యానికి యోగా చాలా మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద నపు న్యాయమూర్తి చంద్రకిశోర్, సీనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి డీబీ శీతల్, ప్రిన్సిపాల్ జూనియర్ న్యాయ మూర్తి శ్రీకాంత్, అదనపు జూనియర్ న్యాయమూర్తి శృతి దూత, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, న్యాయవాదులు కమాల్ రెడ్డి, యాదవ్ రెడ్డి, బస్వరాజ్, నాగరాజు, జగన్, రమేశ్ గౌడ్, మోహన్, వెంకటేశ్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట:** ప్రపంచ యోగా దినోత్సవాన్ని శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగాసనాలు వేశారు. యోగా ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. నిత్య జీవితంలో యోగాను ఒక అలవాటుగా చేసుకోవాలని సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోగులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో వైద్యాధికారి హేమంత్‌కుమార్, సీహెచ్‌వో శివరాజ్, ఆయూష్ ఫార్మాసిస్టు సుదర్శన్ యోగాసనాలు వేయించారు. నిత్యం యోగా చేయ డం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉంటాడని తెలిపారు.

**యాలాల:** దినచర్యలో యోగా భాగం కావాలని ఎంపీపీ బాలేశ్వర గుప్త అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పతంజలి సేవాసమితి, మండల భారతీయ జనతా పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. యోగా ముఖ్య శిక్షకులు అర్జున్ రెడ్డి, ప్యాట నారాయణ రెడ్డి వక్తగా వ్యవహరించిన ఈ కార్య క్రమం ఆద్యంతం ఆసక్తిగా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ జుడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రవీందర్, నాయకులు ఆకుల బస్వరాజ్ తదితరులున్నారు.




కులకచర్ల మండలం ముజాహిద్‌పూర్ మోడల్ స్కూల్‌లో..



పరిగి సబ్‌జైలులో..

### అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పలువురు వక్తలు

**పెద్దేముల్:** యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యశక్తి వం తులుగా తయారవుతారని పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాల పీడీ రాధాకృష్ణ,గ్రామ యువకులు శేఖర్,అశోక్, పరియాద రవికిరణ్ అన్నారు.శుక్రవారం అంతర్జాతీయ యోగా దినో త్సవంలో భాగంగా మండలంలోని పలు పాఠశాల ల్లో, జడ్పీ హెచ్ఎస్ గ్రౌండ్‌లో యోగాసనాలను విద్యార్థులతో, యువ కులతో చేయించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల విద్యా ర్థులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

**కులకచర్ల/పరిగి :** యోగా మానసిక, శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తుందని పరిగి సబ్‌జైలు సూపరింటెండెంట్ రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా పరిగి సబ్‌జైలులో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైలు ఖైదీలు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం యోగా చేస్తారని ఇదే అలవాటును జైలు నుండి విడుదలైన తరువాత కూడా కొనసాగించడం వలన ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది సుధాకర్, విశ్వ నాథ రావు, పరమయ్య, హరికృష్ణ పాల్గొన్నారు.

అలాగే కులకచర్ల మండల పరిధిలోని పలుగ్రామాల్లో, పాఠశాలల్లో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముజాహిద్‌పూర్ గ్రా మంలో మోడల్ స్కూల్‌లో విద్యార్థులు ప్రదర్శన నిర్వ హించారు



వికారాబాద్ పట్టణంలో..



యాలాల మండల కేంద్రంలో...

## చిరస్మరణీయులు ప్రొఫెసర్ జయశంకర్ సార్



తాండూరు: జయశంకర్ సారు విగ్రహానికి నివాళులర్పిస్తున్న తెలంగాణ ఉద్యమకారులు


తాండూరు, జూన్ 21:ప్రొఫెసర్ జయశంకర్ సారు వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం తాండూరు నియోజకవర్గంలోని తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల్లో తెలంగాణ ఉద్యమకారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యావంతులు, ప్రజా సంఘాల ప్రతినిధులు నివాళులర్పించారు. తాండూరు పట్టణంలోని జయశంకర్ సారు విగ్రహానికి స్థానిక నేతలు, ఉద్యమకారులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ సారు కన్న కలలను నిజం చేసేందుకు ఐక్యంగా సారు చూపిన బాటలో నడుస్తూ బంగారు తెలంగాణ సాధించుకుందామని పిలుపునిచ్చారు. భావజాల వ్యాప్తి ద్వారా తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు పోయి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారని గుర్తు చేశారు. నిజమైన తెలంగాణ ఉద్యమ కారులకు అన్యాయం జరగకుండా వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి పలు సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు.

**బొంరాస్‌పేట:** ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎంఆర్‌సీ కార్యాలయం, మండల కార్యాలయాల ఆవరణల్లో ఉన్న జయశంకర్ సార్ విగ్రహానికి టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, ఎంపీడీవో వెంకన్‌గౌడ్, డీటీ రవి, బీజేపీ నాయకుడు బాబయ్య నాయుడు, టీవీవీనాయకులు బాకారం చంద్రశేఖర్, గోపాల్, అనిల్, కాశీపతి తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాలను ఏకంచేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో జయశంకర్ సారు ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంఆర్‌సీ కంప్యూటర్ ఆపరేటర్ మహ్మద్ గౌస్, సీఆర్‌పీ సోమ్లా తదితరులు పాల్గొన్నారు.



మర్పల్లి: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో..

**మర్పల్లి:** ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిరస్మరణీయుడని జడ్పీటీసీ మధుకర్ అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



తాండూరు: జయశంకర్ సారుకు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు

## వాన కాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జడ్పీ సీఈవో యం.సుధీర్**

ధారూరు, జూన్ 21; సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ జడ్పీ సీఈవో యం.సుధీర్ అన్నారు. శుక్రవారం ధారూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల కార్య దర్శులకు వారాంతపు సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు తమ తమ గ్రామ పంచాయతీ కార్యాలయంలోని అన్ని రికార్డులను క్రమ పద్ధతిలో నిర్వహించుకోవాలని సూచించారు. వాతావరణంలో మార్పుల కారణంగా వ్యాధులు సంక్రమించనుండడంతో చాలా మంది ఇబ్బందులు పడే అవకాశముందన్నారు. సరైన జాగ్రతలు పాటిస్తే వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమం లో ధారూరు ఎంపీడీవో నర్సింహులు, ఏపీవో సురేశ్ ఇన్‌చార్జి ఏపీఎం పండరి, పం చాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

కులకచర్ల, జూన్ 21 : స్టేట్ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ శ్రీధర్, కులకచర్ల ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పీరంపల్లి గ్రామంలో ఎస్‌బీఐ వినియోగదారుల సేవాకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీరంపల్లి గ్రామంలో మినీబ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి సారి మండల కేంద్రంలో ఉన్న బ్యాంకు వెళ్లకుండా ఉండేందుకు గ్రామాల్లోనే మినీబ్యాంకు సేవలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఖాతాదారులు డబ్బులను తీసుకోవచ్చును, డిపాజిట్ చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాధికసోమలింగం, యువనాయకులు మురళికృష్ణ, గ్రామస్తులు శ్రీను, అంజి, నర్సింహులు, వెంకటయ్య పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Notice is hereby given that my client Smt. Janga Laxmamma W/o Krishna on 18-06-2024 while taking photo copies in xerox shop at Nandigama Village, had lost / mis placed the orginal Registed Sale Deed No.1361/2002, dated 21-03-2002, excuted by "DHIRAJ THIWARI" in favour of Smt. Bhagavathi Agarwal & others any person who find the above orginal sale deed in Requested to contact and handedover to the under singned the said document.

G. SRINIVASA REDDY B.Com., L.L.B,
Advocate
H.No.13-178, Christian Colony, Shadnagar. Cell: 9963987222

### వానలు కురవాలని పూజలు..



వికారాబాద్ , జూన్ 21 : వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండాలని ఆరాధ్యదైవం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసినట్లు కోటాలగూడ గిరిజనులు తెలిపారు. ప్రతి సంవత్సరం జూన్ మాసంలో శుక్రవారం పూడూరు మండలం గొంగుపల్లి గ్రామంలో ఉన్న గిరిజనుల ఆరాధ్య దైవం అమ్మవారికి వికారాబాద్ మండలం కోటాలగూడ గ్రామంలోని గిరిజనులు పూజలు చేస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది (శుక్రవారం) కూడా అమ్మవారికి కోటాలగూడ గిరిజనులు పూజలు చేశారు.

## ఎల్వోసీలు అందజేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్, జూన్ 21 : అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న కోట్‌పల్లి మండలం ఎన్నారం గ్రామానికి చెందిన జి.రామయ్యకు చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి రూ.1.10లక్షలు వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అందజేశారు. అదే విధంగా మరో వ్యక్తి మొహ్మద్ ఇక్బాల్‌కు సీఎంఆర్ఎఫ్ కింద రూ.1.10లక్షల ఎల్వోసీ బాండ్లను అందజేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

వికారాబాద్,జూన్ 21: వర్షాకాలం ప్రారంభం అయినందున మున్సిపల్ అధికారులు, సిబ్బంది సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల అధికారులకు సూచించారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్, మెడికల్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలలో ఎలాంటి చెత్తా చెదారం, మురుగునీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పట్టణంలో ఎక్కడ చెత్త చెదారం నిల్వ ఉండకుండా, మురుగు కాలువలు క్లీన్ చేస్తూ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ జవాన్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీంద్ర యాదవ్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ నిఖిల్, డాక్టర్ కృప, సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రకాష్, ఇన్‌చార్జి ఎస్సై యేసుదాసు, మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా సాధారణ ప్రజలందరికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు శ్రీ **పాలకూర్ల యాదయ్య గౌడ్ తండ్రి పి. నారాయణ గౌడ్** గారు శ్రీ **సముద్రాల కొండల్ తండ్రి ఎస్. సాలయ్య** గారి నుండి రంగారెడ్డి జిల్లా, మాడ్గుల మండలం, ఇర్విన్ గ్రామం వద్ద గల సర్వే నం. 928/EE/1లోని ఎ. 1.00 గుంటలు విస్తీర్ణం గల వ్యవసాయ మెట్ట భూమి మరియు సరిహద్దులు: ఉత్తరం: రామయ్య భూమి, దక్షిణం: బి. విష్ణు భూమి, తూర్పు: రోడ్, పశ్చిమం: ఎ. వెంకటయ్య భూమి గల దానిని అంగీకారయోగ్యమైన అమ్మక ప్రతిఫలానికి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు మరియు అతనికి భాగ అమ్మక ప్రతిఫలాన్ని కూడా చెల్లించారు.

ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఏదైనా సంబంధం, క్లెయిమ్, హక్కు, ప్రయోజనం లేదా ఇతరత్రా కలిగి ఉంటే, వారు ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఏడు రోజులలోగా చెల్లుబాటైన రుజువులతో వారి యొక్క అభ్యంతరాలను తెలియజేయవలెను. లేనిచో, నా క్లయింటు అతని పేరున గానీ లేదా అతని నామినీల పేరునగానీ సేల్ డీడ్ అమలు చేసుకొనేందుకు ముందుకు సాగుతారు మరియు పైన ఇందులో తెలిపిన నిర్దిష్ట సమయం గడిచిన తర్వాత అందిన అభ్యంతరాలు ఏవైనా స్వీకరించబడవు. కావున, ఈ బహిరంగ ప్రకటన ఇవ్వడమైనది.

సం/– కొణకంచి ఫ్రాన్సిస్, న్యాయవాది
ఫ్లాట్ నం. 401, 4వ అంతస్తు, KKR ఎమ్‌రెల్డ్ అపార్ట్‌మెంట్, కైథలాపూర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, ఫోన్: 9866209641